# ఉపదేశకుడు

## The Preacher

**పాఠ్యోద్దేశము :** రోమా పత్రిక యొక్క వర్తమానము దేవుని యొద్ద నుండి పౌలుకు వచ్చిందని తెలియజేయుట, కాబట్టి, ఈ వర్తమానమును ప్రకటించు ఉపదేశకుడు ప్రజల కొరకు దేవుని యొద్ద నుండి ఒక వర్తమానాన్ని కలిగి యుంటాడు.

**లేఖనము :** రోమా 1:1-7; 10:12-15; 15:14-33; 16:17-27.

### పాఠము

*సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియ జెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు, ఎవడును దాని బోధింపను లేదు గాని యేసుక్రీస్తు బయలుపరచుట వలననే అది నాకు లభించినది. గలతీ. 1:11, 13.*

క్రీస్తు యొక్క రోమా సంఘమునకు ఈ పత్రిక, అపొస్తలుడైన పౌలు చేత వ్రాయబడింది. యెరూషలేములో ఉన్న పేద పరిశుద్ధుల నిమిత్తము ఆసియా సంఘాల నుండి కానుకలను స్వీకరించడానికి అతడు వెళ్లే పరిస్థితిని ముందుగా తెలియ జేయడానికి ఇది వ్రాయబడింది. పౌలు నిరీక్షించినట్లుగా అతడు రోమాకు వెళ్ళాడు. కాని బహుశా అతడు ప్రణాళిక వేసిన పరిస్థితులలో కాదు (రోమా 15:22-26). అతడు యెరూషలేములో బంధించబడ్డాడు మరియు బందీగా వెళ్లాడు (అపొ. కార్య. 21:33).

రోమా సంఘానికి ఈ విధంగా వ్రాయబడిన పత్రిక కొరకు కొన్ని స్పష్టమైన ఉద్దేశాలు ఉన్నాయి. ఉద్దేశము పౌలు జ్ఞానములోనే ఇమిడియుండలేదు. అది దేవుని యొద్ద నుండి, యేసు మరియు పరిశుద్ధాత్మ యొద్ద నుండి వచ్చెను. క్రీస్తునందు ఒక సహోదరునిగా అపొస్తలుడైన పౌలుకు మనం సరియైన గుర్తింపు నివ్వాలి. అతడు గొప్పవారి మధ్య ఉండెను. ఈ రోమా పత్రికలో జ్ఞానము యొక్క గొప్ప లోతును అతడు బయలుపరిచాడు; ఇది ఒక వెలకట్టలేని పత్రిక. అయినను, దేవుడు తన ప్రజలకు ఒక వర్తమానాన్ని ఇవ్వాలని కోరాడు. ఆయన తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా తిరిగి జన్మించే అవకాశాన్ని లోకమంతటికీ అనుగ్రహించే ప్రక్రియలో ఆయన ఉన్నాడు. ఆయన ప్రజల యొక్క ఈ గొప్ప దత్తత కార్యక్రమాన్ని "జగత్తు పునాది" వేయకముందే ప్రణాళికలో కలిగియున్నాడు (ఎఫెసీ. 1:3-6). తిరిగి జన్మించినవారు సర్వహక్కులతో ఆయనకు బిడ్డలైయుంటారు (యోహాను 1:12, 13; గలతీ. 4:4-7).

ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి యేసు పరిశుద్ధాత్మతో పాటు పని చేసాడు. యేసు అంకెల కొలది సంవత్సరాలు ఇశ్రాయేలు ప్రజలకు సువార్తీకరణ చేసాడు. ఆయన ఇప్పుడు సువార్త చేతనైన తన పిలుపులో అన్యులను కూడా కలుపుతున్నాడు. అపొస్తలుడైన పౌలు ఈ పత్రికను వ్రాయడానికి పరిశుద్ధాత్మ ఉపయోగించుకొన్న సమయంలో మార్పు అనేది "బాగా జరుగుచుండెను". సంఘములో యూదా క్రైస్తవులు మరియు అన్య క్రైస్తవులు ఒకనినొకరి సంబంధమును గ్రహించుటకు సహాయము చేయునట్లు ఈ పత్రిక బాగా అవసరమైనది.

పైన చెప్పబడిన చరిత్రయే ఆ సమయంలో ఉన్న పరిస్థితి. అది ఈ పత్రికలో మరింత విపులమైన వివరాల కొరకైన అవసరతను కలుగజేసింది. కాని ఈ పత్రికకు కేవలం ఇది మాత్రమే ఉద్దేశమా? ఖచ్చితంగా కాదు. పరిశుద్ధ లేఖనాలలో ఇటువంటి పత్రిక ఒకటి చేర్చబడాల్సిన అవసరతను దేవుడు చూసాడు?

*దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది. 2 తిమోతి 3:16, 17*

దేవుడు ఒక అద్భుతకరమైన రీతిలో వాడుకొన్న అపొస్తలుడైన పౌలు వంటి క్రైస్తవులను బట్టి మనం కృతజ్ఞులము; అయినను, లేఖనాలలో బయలుపరచబడిన వర్తమానాలను మనం పరిగణించేటప్పుడు, మనుష్యులను గూర్చి తలంచవద్దు. దేవుని బిడ్డలమైన మన కొరకు ఆయన ఒక వర్తమానాన్ని కలిగియున్నాడు. పౌలు మరియు ఇతరుల నుండి మనం పొందుకొన్న పత్రికలు మొదటి శతాబ్దపు పరిస్థితిని బట్టి అప్పటి కాలానికి అవసరమైయుండెను; అయినను, దేవుడు మన సమయాన్ని బట్టి మనల్ని కూడా తన మనస్సులో కలిగియుండెనని మనం ముగించాలి. ఎందుకని? మొదటి శతాబ్దము నుండి ఇప్పటి వరకు దేవుడు ఏ ఇతర పత్రికలను గాని క్రొత్త వర్తమానాలను గాని పంపియుండలేదు గనుక మనం ఈ విధంగా ముగింపు నిస్తున్నాము.

అపొస్తలుడైన పౌలు తాను దేవుని యొద్ద నుండి పంపబడెనని చెప్పుకున్నాడు (రోమా 1:11). అతడు ప్రత్యేకంగా అన్యజనులకు సేవకునిగా పంపబడ్డాడు. అతడు తన స్థితిని ఎలా వ్యాఖ్యానించాడో జాగ్రత్తగా గమనించాలి.

*అయినను అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్త విషయమై యాజకధర్మము జరిగించుచు, దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి, అన్యజనుల నిమిత్తము యేసుక్రీస్తు పరిచారకుడనైతిని. రోమా 15:16.*

సువార్త విషయమై అతడు యాజకధర్మము జరిగించినట్లుగా గమనించుము. ఇది వ్యతిరేక పద్ధతిలో మన కోసం దేవునికి ఒక యాజకుడు సేవ చేయు అదే పద్ధతియైయుండవచ్చు. యేసు, క్రైస్తవుల ప్రధాన యాజకునిగా మన పక్షంగా దేవుని యొద్దకు వెళ్లును. పౌలు దేవుని పక్షంగా మన యొద్దకు సువార్తతో వచ్చాడు. పౌలు తన స్వంత తలాంతులను మరియు సామర్థ్యాలను ఉపయోగించాడు, కాని సారాంశము ఏమిటంటే అతని వర్తమానము దేవుని యొద్ద నుండి వచ్చింది. కాబట్టి, అపొస్తలుడైన పౌలు పత్రికలలోని జ్ఞానము మరియు భావము దేవుని యొద్ద

నుండి వచ్చెను. మనము ఈ రకమైన జ్ఞానము మీద ఆధారపడగలము. 1 కొరింథీ. 2:3-9 చూడుము.

## పౌలు సారాంశము

యేసుక్రీస్తు యూదులకు మరియు అన్యులకు ఇరువురికి పరిచారకుడై యున్నాడని ప్రకటిస్తూ పౌలు తన పత్రికను ముగిస్తున్నాడు. దేవుడు యూదులకు చేసిన వాగ్దానములను యేసు దృఢపర్చాడు. అన్యుల కొరకైన వాత్సల్య కార్యక్రమాన్ని బయలుపరచిన ప్రవక్తల నుండి కొన్ని లేఖనాలను పౌలు చూపించాడు. అన్యులు కూడా వాగ్దాన సంబంధులైన పిల్లలే. రోమా 15:7-12 చదువుము. వాస్తవానికి, యేసు పరలోకానికి తిరిగి వెళ్లిన తర్వాత ఆయన అదే కార్యక్రమాన్ని యూదులకు మరియు అన్యులకు ఇరువురికి అనుగ్రహించాడు.

పౌలు దేవుని ప్రజల్ని కట్టడిచేయాలని ప్రయత్నించలేదు. దేవుని కుమారులుగా భవిష్యత్తు కొరకైన తమ నిరీక్షణపై ఈ లోకంలో తమ బలం అనేది ఆధారపడియుందని వారు తెలుసుకొనునట్లు అతడు చేసాడు (రోమా 15:13). భవిష్యత్తు సంగతులను గూర్చిన నిరీక్షణ, ప్రస్తుత కాలములో క్రైస్తవులు ఆనందాన్ని కలిగియుండునట్లు సాధ్యపరుస్తుంది. భవిష్యత్తును గూర్చిన మన దర్శనం అనేది పరిశుద్ధాత్మ సన్నిధి వలన దేవుని యొద్ద నుండి రావాలి. దేవుని కొరకు పరిశుద్ధాత్మ సంపూర్తి చేసిన విషయాలను బట్టి పౌలు కీర్తినంతటిని పరిశుద్ధాత్మకు ఇచ్చాడు (రోమా 15:17-19). పరిశుద్ధాత్మ ఏదో కేవలం ఒక శక్తి వలె పౌలు చేత చూడబడలేదు. అయితే పౌలు పరిశుద్ధాత్మను దైవత్వములో ప్రేమించ సమర్థుడైన వ్యక్తిలా చూశాడు (రోమా 15:30).

రోమా సంఘాన్ని పౌలు హెచ్చరించాడు, అలాగే మనం కూడా దేవుని వలన హెచ్చరించ బడ్డాము. "భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడి." అంటే మనం లేఖనాలలో నుండి ఏమి నేర్చుకున్నామో దానికి సంబంధించి, మనం వారిని పనిశీలన చేయడానికి హెచ్చరించబడ్డాము. మనం మేలు విషయమై జ్ఞానులును మరియు కీడు విషయమై నిష్కపటులునై యుండాలి. అబద్ధ బోధకుడు గుర్తించబడి సహవాసములో నుండి బహిష్కరించబడాలి. వారు తమ స్వంత కడుపునకే దాసులు (రోమా 16:17-19). పౌలు తన రచనల ప్రారంభములోనే సంఘ సభ్యుల దైవ భక్తిని, ధనాన్ని సొమ్ము చేసుకోడానికి ప్రయత్నించే అబద్ధ బోధకులను గూర్చి మరియు ధనాపేక్షగల వారిని గూర్చి అతడు సంఘాలను హెచ్చరించాడు (గలతీ. 4:17; 6:13; 1 థెస్స. 2:5; 2 కొరింథీ. 2:17).

ఈ అద్భుతమైన పత్రిక యొక్క చివరి మూడు వచనాలలో, పౌలు దేవుని జ్ఞానమును బట్టి ఆయన్ని స్తుతించాడు. బోధకుడైన పౌలుకు ఈ జ్ఞానము అను గ్రహిచబడింది. ఇది శుభవార్తను కలిగి యుండి గతంలో మున్న మర్మాలను బయలు పరుస్తుంది. ఇది భవిష్యత్తు కొరకైన నిరీక్షణను ఇస్తుంది. పౌలు దేవునికి మహిమను చెల్లిస్తున్నాడు ఎందుకంటే నిత్యత్వపు పునాది మీద మానవాళిని స్థాపించుటకు దేవుడు మాత్రమే శక్తిమంతుడని అతడు గుర్తించాడు (రోమా 16:25-27). క్రైస్తవులు నిత్యత్వపు పునాది మీద స్థాపించబడియుండగా, సర్వశక్తుడైన సజీవ దేవుడు ఈ రకమైన కార్యక్రమమును అనుగ్రహించగలడు.

భూమి మీద పౌలు దినాలలో అతడు ప్రకటించుటకు దేవుడు తన కార్యక్రమాన్ని గూర్చిన వర్తమానాన్ని క్రీస్తు ద్వారా అతనికి ఇచ్చెను. పౌలు ఒక అపొస్తలుడు, ఒక బోధకుడు, మరియు ప్రకటించువాడు (2 తిమోతి 1:11). "అపొస్తలుడు" అనే పదము "అపొస్టొలొస్" (apostolos) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే "ముందుగా పంపబడేవాడు" (one sent forth). "ప్రకటించువాడు" అనేది "కెరుక్స్" (kerux) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే "మొర్ర పెట్టువాడు, ప్రకటన చేయువాడు లేదా చాటింపు వేయువాడు. (crier, proclaimer or herald). "బోధకుడు" అనేది "డిడాస్కలొస్" (didaskalos) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే "సూచించు వాడు" (instructor) ప్రకటించబడిన వర్తమానాన్ని శ్రోతల స్థాయికి తగ్గట్లుగా "క్రిందికి ధ్వనింప" (sounds down) చేసేవాడే బోధకుడు.

పౌలు దేవుని యొద్ద నుండి నేరుగా ఒక వర్తమానంతో పంపబడ్డాడు. అతడు వర్తమానాన్ని ప్రకటించి తాను దేవుని యొద్ద నుండి తెచ్చిన వర్తమానాన్ని ఎలా ఉపయోగించాలో ప్రజలకు సూచించాడు. ముఖ్యమైనది ఏమిటంటే వర్తమానము -మనిషి కాదు. పౌలు ఒక వ్యక్తి వలె ప్రాముఖ్యమైనవాడే; అయిననూ, మన బ్రతుకుల కొరకైన శక్తి అనేది అతడు ప్రకటించిన వర్తమానంలో ఉంది.

## నేటి ఉపదేశకుడు

(The Preacher Today)

మనకు ఈ రోజు అపొస్తలుడైన పౌలు లేడు, కాని మనకు వర్తమానము ఉంది. దేవుని యొద్ద నుండి వ్యత్యాసమైన వర్తమానము రాకుండా, మనం మరొక అపొస్తలుని కోసం ఎదురు చూడకూడదు. దేవుడు పౌలు కిచ్చినటువంటిది కాక వేరే వ్యత్యాసమైన వర్తమానాన్ని ఎవరైనా ప్రకటిస్తే, అతడు అబద్ధికుడు (గలతీ. 1:6-9). ఇప్పుడు బైబిలులో ఉన్నట్లుగా దేవుని కొరకైన బిడ్డల్ని అభివృద్ధి పరచడానికికున్న సంపూర్ణ కార్యక్రమాన్ని మనం గనుక కనుగొనగలిగితే, అప్పుడు మనకు మరొక అపొస్తలుని అవసరత రాదు మరియు మనం ఆశించనవసరం కూడా రాదు. పరిశుద్ధాత్మ వలన పౌలు పొందుకొన్న అదే వర్తమానాన్ని ఇప్పుడు మనం వ్రాత రూపంలో కలిగియున్నాము.

ఇప్పటికీ ఉపదేశకుల మరియు బోధకుల అవసరత ఉంది. మనం ప్రకటించగలము, అంటే దేవుని యొద్ద నుండి ఒక వర్తమానాన్ని ప్రజలకు తెలియజేయడం. అది మన జ్ఞానమవ్వదు, కాని మనం గనుక వర్తమానాన్ని సరిగ పొందుకుంటే దేవుని జ్ఞానమవుతుంది. దేవుని మాట బైబిలులో లభ్యమవుతుంది. మన ఆత్మీయ ఎదుగుదల విషయమై మనకు సహాయం చేయడానికి పరిశుద్ధాత్మ అందుబాటులో ఉన్నాడు. ఆత్మీయ ఎదుగుదల అనేది బైబిలులో ఉన్న ఆత్మీయ వర్తమానాలను మనం మరింత చక్కగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. జ్ఞానం కోసం అడిగే నమ్మకస్తులైన క్రైస్తవులకు జ్ఞానాన్ని అనుగ్రహించడానికి దేవుడు వాగ్దానం చేసాడు (యాకోబు 1:5).

నేటి వర్తమానికుడు లేదా ఉపదేశకుడు (a preacher) ఉపదేశకుడైన (the preacher) పౌలు వలె ప్రాముఖ్యమైనవాడు, అంతే. నేటి బోధకుడు (a teacher) బోధకుడైన (the teacher) పౌలు వలె ప్రాముఖ్యమైన వాడు, అంతే. దేవుని వాక్యాన్ని ప్రకటించేటప్పుడు మనం శక్తిమంతులముగా ఉండగలము. అపొస్తలుడైన పౌలు వంటి వారెవరినైనా కనుగొనుటకు మనం ఆశించకూడదు, ఎందు కంటే మనకు వారి అవసరత లేదు. మనకు దేవుని వర్తమానం బైబిలులో ఉంది. లోకంలో "ఆదామునందు"న్న మానవుని కొరకు మరియు "క్రీస్తులో" ఆదామునందున్న మానవుని కొరకు దేవుని నుండి వచ్చిన వర్తమానమును బట్టి మనం దేవునికి స్తోత్రం చెల్లిద్దాము.

మనం అంతా "విశ్వాసమునకు తగిన విధేయత" లోనికి నడిపించబడియుండ వచ్చు. పౌలు తన పత్రికలో ఈ పదాలను మొదటి మరియు చివరి అధ్యాయాలలో వాడటం మనం గమనిస్తాము. రోమా 1:5 మరియు రోమా 16:26 చూడుము. ఇది దేవుని నీతిని ఇప్పుడు మనకు దానముగా అనుగ్రహించు విశ్వాస రకము. లోకంలో జీవించడానికి దేవుని చిత్తం మంచిదియు, అనుకూలమైనదియు మరియు సంపూర్ణ మైనదని మనం ఋజువు చేయునట్లు కారణమయ్యే విశ్వాసము ఇదే. క్రైస్తవులు విశ్వాసము ద్వారా జీవిస్తారు (రోమా 1:17). దేవుని కుమారునిగా నిత్యజీవానికి నడిపించే ఉన్నత మార్గంపై పరిశుద్ధాత్మ వలన మనం నడిపించబడునట్లు చేసేది ఈ రకమైన విశ్వాసమే.

> *ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము- అబ్బా, తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము.*     *రోమా 8:15.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. పౌలు రోమా పత్రిక వ్రాసిన సమయంలో అతని త్వరితమైన మరియు తరువాత ప్రణాళిక ఏమిటి?
2. రోమా పత్రికను ప్రేరేపించినది ఎవరి జ్ఞానము?
3. ఈ పత్రిక కొరకు త్వరితమైన ఉద్దేశము ఏమిటి?
4. ఈ పత్రిక కొరకు తర్వాతి ఉద్దేశము ఏమిటి?
5. దేవుని వాక్యానికి సంబంధించి మరియు అతడు ప్రకటించినవారికి సంబంధించి అపొస్తలుడైన పౌలు తనను తాను ఎలా చూసుకున్నాడు?
6. యేసు యూదులకు మరియు అన్యులకు ఎలా సేవకుడైనాడు?
7. మన బలం కోసం క్రైస్తవులమైన మనల్ని పౌలు ఎవరికి కలపాలని చూస్తున్నాడు?
8. బైబిలు బోధకు వ్యతిరేకమైన ఆటంకముగా మారే వారి ప్రాథమిక గుణలోపాలు ఏమిటి?
9. ఒక ఉపదేశకుని (a preacher) మరియు ఒక బోధకుని ( a teacher) యొక్క పరిచర్య మధ్య గల వ్యత్యాసం ఏమిటి?
10. ఈరోజు మనం మరొక అపొస్తలుని కోసం ఎందుకు ఎదురుచూడకూడదు?
11. నేటి బోధకుడు గాని ఉపదేశకుడు గాని మొదటి శతాబ్దములో వలె శక్తివంతులై ఎందుకుండాలి?
12. క్రీస్తు యొక్క రోమా సంఘానికి వ్రాయబడిన ఈ గొప్ప పత్రికలో బయల్పరచబడిన ఆశీర్వాదములన్నియు మనకు ఏ విధమైన విశ్వాసాన్ని ఇస్తాయి?